


# నవభూమి

## వరంగల్

అనుబంధం

09 నవంబర్,2024 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


కొలువుదీరిన తొర్రూరు విపణి

# పాలకవర్గం





**తొర్రూరు, –నవభూమి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం గురువారం మార్కెట్ ఆవరణలో ఘనంగా జరిగింది. నూతన ఛైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, ఉపఛైర్మన్ భట్టునాయక్‌తోపాటు డైరెక్టర్‌ల ప్రమాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఆయనతో స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు రామచంద్రనాయక్, మురళీనాయక్, వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్‌లు హాజరయ్యారు. మొదటగా పాలకేంద్రం నుంచి సభావేదిక వరకు కార్యకర్తలు డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, బాణాసంచా మోతలు, బంజరాల నృత్యాల మధ్య ర్యాలీ నిర్వహించారు. నూతన కమిటీతో ప్రమాణం..సభావేదికపై మొదటగా అతిథిలు జ్యోతి వెలిగించారు. అనంతరం నూతన పాలకవర్గంతో డీఎంవో వెంకటేశ్వర్లు ప్రమాణం చేయించారు. పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాసరెడ్డి 32 నిమిషాల పాటు ప్రసంగించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు అంతకుముందు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను ప్రజలు తిరగరాశారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తున్నామన్నారు. ఛైర్మన్, ఉపఛైర్మన్ తిరుపతిరెడ్డి, భట్టునాయక్‌లు మాట్లాడుతూ.. మార్కెట్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ రవీంద్రనాయక్, మున్సిపల్ ఛైర్మన్ రామచంద్రయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ హరిప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా

# సీఎం రేవంత్ రెడ్డి పాలన



2

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# పుట్టినరోజు వేడుకలు



**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 8 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్ హాజరై, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచిపెట్టడం, బాణాసంచాలు పేల్చడం ద్వారా పుట్టినరోజు వేడుకలను సంతోషంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పునాది నుండి పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని వర్గాలను కలుపుకొని, దేశంలోనే ముందున్న రాష్ట్రాల సరసన నిలబెట్టే విధంగా ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తక్కువ కాలంలోనే ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు," అని అన్నారు. అర్బన్ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ, "గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసంతృప్తి చెందారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలలోనే సుమారు 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయడం జరిగింది. ఈ నియామక ప్రక్రియ సకాలంలో పూర్తి చేయడం ద్వారా డీఎస్సీ, గ్రూప్ వన్, గ్రూప్ 2, జేఎల్ఈ, నర్సింగ్ తదితర పోస్టులను సమర్థవంతంగా భర్తీ చేసింది. రైతులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీ అమలు చేసి, రైతుల కళ్లల్లో ఆనందభాష్పాలు నింపిన ప్రభుత్వం కాంగ్రెస్. అన్ని వర్గాలను, కులాలను, మతాలను సమానంగా చూస్తూ, సక్రమంగా నడిపిస్తున్న పార్టీ కాంగ్రెస్," అని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ నాయకులు, మహిళా వింగ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీస్ఇమేజ్ పెంచాలి



3

## రోడ్డు,శంకుస్థాపన పనుల ప్రారంభించిన మంత్రి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 7 (నవభూమి):** రాయపర్తి మండలం,పెరికవేడు గ్రామం నుండి అన్నార%శీ% గ్రామం వరకు సి ఆర్ ఆర్ నిధులతో సుమారు ఏడు కోట్ల రూపాయల అంచనా విలువ గల రోడ్డు,శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవం నిర్మాణలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే హనుమా%శీ%డ్ల యశస్విని రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, చీఫ్ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్,ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృశ్యం సాధించారని తెలిపారు,సుమారు 7 కోట్ల నిధులతో నిర్మాణ పనులు ప్రారంభించామని,నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాంట్రాక్టర్లకు సూచించారు,రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో రాజి పడేదే లేదని తెలిపారు,ఎన్నికలలో వచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఒకొకటిగా నెరవేరిస్తుందని, రానున్న రోజులలో ఐదు లక్షలతో రెండు పడకల ఇండ్లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఎదులకంటి రవీందర్ రెడ్డి, పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షులు తీగాలా సాయిలు,మరియు అధికారులు మండల పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి నవంబర్ 7 (నవభూమి)** :రాయపర్తి మండలం పెరికేడు గ్రామ%శీ%లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశశ్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపో వద్దని వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా,అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యా%శీ% కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,అధికారులు,గ్రామ పార్టీ అధ్యక్షులు తీగాలా సాయిలు మరియు అధికారులు మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా

# సీఎం రేవంత్ రెడ్డి పాలన

◆ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు–నవభూమి:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 11 నెలలోనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తాడన్నారు. సీఎం పేద ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి,సంధ్యారాణి, సామ రామ్మూర్తి, విశ్వప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, నరేందర్ రెడ్డి, రవీంద్ర చారి, సురేందర్ రాజు, దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి,జలీల్, సురేష్, కృపాకర రాజు,గూడెల్లి రామచంద్రు, పంజా కల్పన, వెలుగు మహేశ్వరి, శ్రీనివాస్, రవి, చీదిరాల రవి, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను నియంత్రణ చేసి గ్రామాల్లో

# గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

◆ కాటారం సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన

◆ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్



**కాటారం,నవంబర్ 8 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో బెల్ట్ షాప్ లను నియంత్రణ చేసి ప్రతి గ్రామంలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరుగు తున్నాయని వీటివలన సామాన్య ప్రజలు,యువత మీద ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు యువత అలవాట్లను ఆసరా చేసుకొని గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా పెరుగుతుందని,దీని వలన ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని అదే గనక జరిగితే దేశ భవిష్యత్తు కోసం శక్తిసామర్థ్యాలను ఉపయోగించాల్సిన యువకులు బెల్ట్ షాపులకు,తద్వారా గంజాయి కి బానిసలై దాన్ని వ్యసనంగా మార్చుకొని వారి భవిష్యత్తును కరిగించు కునే పరిస్థితి ప్రస్తుతం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపాడు.నియంత్రించక పోతే యువత ఉన్మాదులుగా మారే అవకాశం ఉందని అది దేశ భవిష్యత్తు కే ప్రమాదం అని అన్నారు.అంతేకాక దీనిని ఆసరా చేసుకున్న వైన్సులు 20 నుండి 50 రూపాయల లాభం కోసం బెల్ట్ షాపులకి విపరీతంగా మందును విక్రయిస్తున్నారని పేర్కొన్నాడు.తక్షణమే దీని నియంత్రించి యువతలో విజ్ఞానం సామాజిక స్పృహను పెంచేందుకు గ్రామాల్లో గ్రంథాలయాల ను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను కల్పించి యువతను కాపాడాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.గ్రామాల్లో ప్రతి కిరాణా దుకాణం బెల్ట్ షాప్ గా మారాయని,నిత్యావసర వస్తువులు అమ్మిన విధంగానే ప్రతి చిన్న చిన్న షాప్ లలో కూడా మందు అమ్ముతున్నారని తెలిపాడు.దీనిని నియంత్రించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.సంబంధిత అధికారుల అండ దండలతో బెల్ట్ షాప్ లు నిర్వహిస్తూ,యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని ఆరోపించాడు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

◆ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి నవంబర్ (8)** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి జన్మదిన మహోత్సవ వేడుకలను శుక్రవారం పాలకుర్తి.ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరంకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షులు గిరాగని కుమార్, పార్టీశ్రేణులు,ప్రజాప్రతినిధులు,రేవంత్ రెడ్డి అభిమానులు, తదితరులు పాల్గొ న్నారు

## అంతిమ యాత్రలో పాల్గొన్న - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి నవంబర్ 7 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామ మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారులు కర్ర సరిత - రవీందర్ రెడ్డి చిన్న కుమారుడైన కర్ర కరుణాకర్ రెడ్డి (23) హైదరాబాదులోని కీసర రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా.ఈ రోజు వారి స్వగ్రామం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించిన.రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో బిల్లా సుధీర్ రెడ్డి ,జీనుగు అనిమిరెడ్డి, పూస మధు, పోగులకొండ వేణు ,ముద్రబోయిన సుధాకర్, నయీమ్ ,ప్రభాకర్ మరియు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీలో హెూరా హెూరీగా షటిల్ టోర్నమెంట్





**కాటారం,నవంబర్ 8 నవభూమి ప్రతినిది:**కాటారం మండల కేంద్రం లోని ఆదర్శనగర్ కాలనీ యువకుడు వెనుగంటి శశిధర్ రెడ్డి జన్మదినం సందర్బంగా శుక్రవారం రోజున షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు.శశిధర్ రెడ్డి జన్మదినం సందర్బంగా క్రీడాకారులు అందరు కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినం సందర్బంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయం అని,యువత మద్యం డ్రగ్స్ గంజాయి లకు దూరంగా ఉండాలి అని జన్మదినం సందర్బంగా క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటుంది అని మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు.అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీ యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

### ప్రజలకుఅందుబాటులో ఉండాలి,

# పోలీస్‌ఇమేజ్ పెంచాలి

- పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎస్పీ
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్
- పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల సంతృప్తి
- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి









**మహబూబాబాద్ నవభూమి ప్రతినిధి నవంబర్ 8:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఈరోజు గూడూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారికి గూడూరు సిఐ బాబురావు గారు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎస్పీ గారు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి వారికి సంబంధించిన కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేయడం జరిగింది. స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన ఎస్పీ తర్వాత స్టేషన్కు సంబంధించిన వాహనాలు మరియు ఆయుధాల యొక్క పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించి వర్టికల్ వారిగా సిబ్బంది యొక్క పనితీరుకు సంబంధించి రివ్యూ చేసిన ఎస్పీ గారు సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైల్స్ మరియు రికార్డులను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ ఇమేజ్ ను పెంచే విధంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువత గాంజా మరియు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా చూడవలసిన బాధ్యత పోలీసుల పై ఉందన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి యొక్క యోగక్షేమాలు మరియు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సహృదయంతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఫిర్యాదుదార్ల సమస్యలను పరిష్కరించడంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రీడా ప్రాంగణంను ప్రారంభించిన ఎస్పీ 24%ఇ% 7 పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని, దీనికి గాను వారికి కాస్తంత మానసిక ఉల్లాసం కలిగించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అనే ఉద్దేశంతో స్టేషన్ ఆవరణలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు ఎస్పీ గారి చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్ట్, షటిల్ కోర్ట్ మరియు క్రికెట్ నెట్ ప్రాక్టీస్ సంబంధించిన శిలాఫలకము ను ఆవిష్కరించడం జరిగింది. ఎస్పీ గారు క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటగా వాలీబాల్ కోర్టు ప్రారంబించి,సర్వీస్ చేసి, యువత తో వాలీబాల్ మ్యాచ్ ఆడుతూ అద్భుతమైన షార్ట్ లను ఆడడం జరిగింది.ఆతరువాత బాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించి, రాకెట్ పట్టి షార్ట్స్ తో అలరించారు,క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా బ్యాటింగ్ చేస్తూ తనలో ఉన్న అద్భుతమైన క్రీడా ప్రదర్శన బయటపెట్టారు. అద్భుతమైన షాట్లు ఆడుతూ ప్రొఫెషనల్ క్రీడాకారున్ని గుర్తు చేశారు. క్రీడల పట్ల తనకున్న మక్కువను తెలియజేసిన ఎస్పీ అధికారులు మరియు సిబ్బంది క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకుని ఉల్లాసం తో పాటు ఫిట్నెస్ పెంపొందించుకోవాలని సూచించారు.

# ములుగు మున్సిపాలిటీకి కొత్త ప్రతిపాదనలు

**ములుగు, -నవభూమి:** పెండింగ్‌లో ఉన్న 'ములుగు మున్సిపాలిటీ' వ్యవహారానికి సంబంధించి కొత్త ప్రతిపాదనలతో ప్రభుత్వానికి సిఫారసు చేశారు.పాత ప్రతిపాదనలకు తోడుగా మరో గ్రామాన్ని విలీనం చేస్తూ.. ప్రతిపాదించారు. గ్రామసభ తీర్మానంతో ప్రణాళిక రూపొందించారు. 2022లో బిల్లుకు రూపకల్పనసెప్టెంబర్ 12, 2022న 'ములుగు'ను మున్సిపాలిటీగా ప్రతిపాదిస్తూ అప్పటి భారాస ప్రభుత్వం అసెంబ్లీలో బిలు ప్రవేశపెట్టింది. ఆ తర్వాత రెండు చట్ట సభల్లో ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లోనే ఉంది. 2023లో అసెంబ్లీ, 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగడం, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు పదవికి రాజీనామా చేయడం, కొత్త గవర్నర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పాటు సుమారు రెండు నెలలు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. మున్సిపాలిటీ ఏర్పాటు జాప్యంతో జిల్లా ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అనుమానాలు తొలగించేందుకు మున్సిపాలిటీ ఏర్పాటు కసరత్తును ముమ్మరం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లు జోలికెళ్లకుండా గతంలో ప్రతిపాదించిన గ్రామాలతో పాటు మరో గ్రామాన్ని విలీనం చేయాలని జిల్లా అధికారులు రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ శాఖకు సిఫారసు చేశారు.

## ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి



**తొర్రూరు-నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏ ఐ వై హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు.కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సు గా పోరాడుతున్న ఏఐవై హెచ్ పి ఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్ , ఇతర పదవుల్లో నియమించి గౌరవించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వై హెచ్ పి ఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ , నడిగడ్డ సంపత్ , నడిగడ్డ సదానందం, నడిగడ్డ సోమయ్య, నడిగడ్డ సందీప్, కూతాటి వేణు, అంగిడి ఎల్లయ్య, నడిగడ్డ అంజి, నడిగడ్డ వీరసోములు , ఉప్పలయ్య, వీరేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**పాలకుర్తి-నవభూమి:** ఆలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. తొర్రూర్ మండలంలోని వెలికట్ట గ్రామంలో గణపతి, సుబ్రమణ్య, నవగ్రహ, నాగరాజా, మహా శిలా ధ్వజ స్తంభ సహిత శివాంజనేయ స్వామి నూతన దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ%శీ%లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యేకు ప్రజలు సంస్కృతిక కోలాటం నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, వేద పండితులు పూర్ణ కుంభాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో ప్రజలంతా కలిసి కట్టుగా ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఓబిసి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు వీరమనేని రమేష్, మహిళా అధ్యక్షురాలు దీకొండ రాధిక సంపత్, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమగ్రాభివృద్ధికి బాటలు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడు గులు వేస్తోంది. అభివృదిలో కీలక పాత్రపోషించే రోడ్ల విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా మహానగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్‌పెడుతూ అభివృద్ధికి బాటలు వేస్తూ ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టిం ది. కొత్తగా నిర్మించే 13కి.మీ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) చుట్టూ భూములకు భారీగా డి మాండ్ పెరగనుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్ర మలు ఏర్పాటుకు అనుకూలంగా ఔటర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) ఉండనుంది. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకునే అవకాశం ఉం ది. ఓఆర్ఆర్‌తో భారీ వాహనాలు నగరంలోకి రాకుండా హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, భూపాలపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లనున్నా యి. ఓఆర్ఆర్ చుట్టూ కొత్త పరిశ్రమల ఏర్పా టు, విద్యా సంస్థలు తదితర వ్యాపారాలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఓఆర్ఆర్, ఐ ఆర్ఆర్‌పై అధికారులతో ఇటీవల కీలక సమా వేశం నిర్వహించారు. త్వరగా పనులు చేపట్టేం దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ రెండింటికి సుమారు రూ.2వేల కోట్ల వరకు నిధులు అవసరం కానుం డటంతో వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. ఓఆర్ఆర్, ఐఆర్ఆర్ పనుల్లో కదిలిక రావటంతో ఓరుగల్లువాసుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఇన్నర్ రింగ్‌రోడ్డు కోసం 53ఏళు ్లగా ఎదురుచూపు వరంగల్ నగర వాసుల 53ఏళ్ల కల సాకారం కాబోతోంది. 1971లో వరంగల్ మాస్టర్ ప్లాన్‌లో 200అడుగుల ఇన్నర్ రింగు రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో దీనికి రోడ్ల, భవనాల శాఖ రూ.50కోట్లతో అంచనాలు నూపొందించగా. అప్పటి ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అయితే అప్పటి నుంచే పలు కారణాలతో పనులు ముందుకు సాగలేదు. అయితే 2008లో ఐఆర్ఆర్ పనుల్లో కొంత కదిలిక వచ్చినా ముందుకు సాగులేదు. 200 అడుగుల వెడల్పుతో ఆరెపల్లి వద్ద ఉన్న ఆర్ఆర్ నుంచి 13కిలో మీటర్ల దూరంలో ఉన్న నాయుడు పెట్రోల్ బంక్ జంక్షన్ వరకు ఐఆర్ఆర్ నిర్మాంచాలని ప్రతిపాదించారు. ఇందుకోసం 2012లో ప్రభుత్వం రూ.20కోట్లు కేటాయించింది. వీటితో భూసేకరణకు మార్కింగ్ చేశారు. ఆ తరువాత రోడ్డు పనులు అటకెక్కాయి. 2018లో మరోసారి ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయి. 2019మే నెలలో భూసేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీకి చర్యలు చేపట్టారు. ఇందులో మొదటి దశలో నాయుడు పెట్రోల్ బంకు నుంచి ఎనుమాముల వరకు 8కిలో మీటర్లు, రెండో దశలో ఎనుమాముల నుంచి ఆరెపల్లి ఆర్ఆర్ వరకు 5కిలో మీటర్ల ఐఆర్ఆర్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. 360మంది భూనిర్వాసితుల్లో 200మందికి పరిహారం ఇవ్వగా, ఇంకా 160మందికి పరిహారం ఇచ్చే విషయంలో గత ప్రభుత్వం తాత్సారం చేసింది. దీంతో నిర్వాసితుల ఆందోళనలు, నిధుల లేమితో పనులు మరోసారి నిలిచిపోయాయి. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో వరంగల్ సమగ్రాభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. వరంగల్ నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఐఆర్ఆర్ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇన్నర్ రింగు రోడ్డును 13కి.మీ పొడువుతో 200 అడుగుల వెడల్పుతో నాయుడు పెట్రోల్ పంపు నుంచి ఉర్సు, తిమ్మాపూర్, ఫోర్ట్ వరంగల్, గొర్రెకుంట, ఎనుమాముల, పైడిపల్లి, నుంచి ఆరెపల్లి వద్ద ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేసేలా మ్యాప్ సిద్ధం చేశారు. ఇందు కోసం ప్రభుత్వం తాజాగా రూ.570కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం డీపీఆర్‌ను రూపొందించింది. ఇందులో నుంచి భూసేకరణ కోసం రూ.350కోట్లు, రోడ్లు, చెట్లు తొలగింపు తదతర వాటి కోసం రూ.220కోట్లు ఖర్చు చేయనున్నారు. అయితే గత ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయింపులు లేకపోవటంతో కూడా నుంచి రూ.120కోట్లు ఖర్చు చేశారు. రోడ్డు మార్కింగ్‌తో పాటు లైనింగ్, భూ నిర్వాసితులకు పరిహారం తదితర వాటికి కూడా నిధులనే వెచ్చించారు. ప్రభుత్వం మరో రూ.450కోట్ల వరకు నిధులు ఐఆర్ఆర్‌కు కేటాయిస్తే పనులు ముందుకు సాగుతాయి.ఓఆర్ఆర్‌తో ట్రాఫిక్ కష్టాలకు చెక్...ఓరుగల్లువాసుల మరో కలయిన ఔటర్ రింగ్‌రోడ్డు పనులను చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. 2017లో 71కిలో మీటర్ల వరకు ఓఆర్ఆర్‌ను నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా.. ఇందులో భాగంగా ఉత్తరం వైపు రాంపూర్ నుంచి ఆరెపల్లి వరకు 30కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారుల శాఖ నిర్మించింది. ఇక దక్షిణం వైపు రాంపూర్ గ్రామం నుంచి నష్కల్, ధర్మపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నెలు, బొల్లికుంట, కాపుల కానిపర్తి, వసంతాపూర్, ధర్మారం, బొడ్డు చింతలపల్లి. మొగిలిచర్ల, కొత్తపేట మీదుగా 41 కిలోమీటర్ల రోడ్డును ఆరెపల్లి వద్ద ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయాల్సిన రోడ్డును ఆర్ అండ్ బీ నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే ఓఆర్ఆర్‌కు అధికారులు మార్కింగ్ చేసినా గత ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలనే లక్ష్యంతో ఓఆర్ఆర్ నిర్మాణం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. దక్షిణం వైపు 41 కిలో మీటర్ల రోడ్డును మూడు విడతల్లో పూర్తి చేయాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. తొలి విడతలో 20కిలో మీటర్లు, రెండో విడతలో 11కిలో మీటర్లు, మూడో విడతలో 10కిలో మీటర్ల రోడ్డును నిర్మించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఇందు కోసం సుమారు 911ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందని అధికారులు ప్రతిపాదనలు చేశారు. భూసేకరణతో పాటు రోడ్డు నిర్మాణం, వంతెనల నిర్మాణం తదితర వాటికోసం సుమారు రూ.1,500కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు చేశారు. ఇందులో ఉత్తరం వైపు రూ.700కోట్లతో పనులు పూర్తయ్యాయి. ఇక మిగిలిన సుమారు రూ.800కోట్లతో ఓఆర్ఆర్ పూర్తి అయితే ములుగు, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, వర్ధన్నపేట, జనగామ, స్టేషన్‌ఘనపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు నగరంలోని ట్రాఫిక్ కష్టాలు లేకుండా వెళ్లేందుకు సౌకర్యవంతంగా మారనుంది. అంతేకాకుండా మామునూరు ఎయిర్‌పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ కోట, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ తదితర వాటికి వెళ్లేందుకు నగరంలోకి రానవసరం ఉండదు. మొత్తానికి సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఓఆర్ఆర్, ఐఆర్ఆర్‌లపై ప్రభుత్వంలో కదిలిక రావటంతో ఓరుగల్లు వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)ఉత్తరం వైపు ఎన్‌హెచ్163 నుంచి 30కిలో మీటర్లు పనులు పూర్తయ్యాయి. దక్షిణం వైపు 41కిలో మీటర్లు రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది సుమారు 911ఎకరాల భూమి భూసేకరణ చేయాల్సి ఉంది.అంచనా వ్యయం సుమారు రూ.1,500కోట్లు కాగా ఇందులో ఉత్తరం వైపు రూ.700కోట్లతో పనులు పూర్తయ్యాయి.ఓఆర్ఆర్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు: రాంపూర్, నష్కల్, ధర్మపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నెలు, బొల్లికుంట, కాపుల కానిపర్తి, వసంతాపూర్, ధర్మారం, బొడ్డు చింతలపల్లి. మొగిలిచర్ల, కొత్తపేట నుంచి ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయనున్నారు.ఇన్నర్ రింగురోడ్డు (ఐఆర్ఆర్)13కి.మీ పొడువు.. 200ఫీట్ల వెడల్పు ఉంటుంది.అంచనా వ్యయం రూ.570కోట్లు కాగా ఇందులో భూసేకరణ కోసం రూ.350కోట్లు, రోడ్లు, వంతెనలు తదతర వాటి కోసం రూ.220కోట్లు వెచ్చించాలి.ఇప్పటి వరకు రూ.120కోట్లు కూడా నిధులు ఖర్చుచేశారు.ఐఆర్ఆర్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు: నాయుడు పెట్రోల్ పంపు నుంచి ఉర్సు, తిమ్మాపూర్, ఫోర్టు వరంగల్, గొర్రెకుంట, ఎనుమాముల, పైడిపల్లి, ఆరెపల్లి ఓఆర్ఆర్ అనుసంధానం అవుతుంది.